వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 5 ఏప్రిల్ 2024

# దోమకొండ మండల కేంద్రంలో గాలి తీరు...?

## నిరక్షరాశులే నిండుగా ఉన్నారంటే ఆయనకు రెండు పదవులు



దోమకొండ ఏప్రిల్ 4 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గాలి తీరువటం విచిత్రంగా ఉంటుంది. నిరక్షరాశులే నిండుగా ఉన్నారంటే గాలికి రెండు పదవులు ఉన్నాయి. మండలంలో ఆయనకు రెండు పదులు ఉన్నాయంటే ముఖ్య నాయకులకే తెలియదని చెప్పు కోవడం విడ్డూరంగా మారింది. దోమకొండ మాచారెడ్డి రెడ్డి పాత మండలాలు నెల నెల హెచ్ఐవి బాధితులు దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాల్సి ఉండగా అవేం పట్టనట్టుగా దర్జాగా విలేకరిగా అన్న బిన్గంతో కిందికేలి చూస్తూ వెహికల్ గా మాట్లాడం ఆయన నైజం. అతను పేపర్ లోకి రాకముందు ఆయన పరిస్థితి ఏమిటి? పేపర్లోకి వచ్చాక ప్రస్తుతం ప్రస్తుతం ఉన్న ఆయన పరిస్థితి ఏమిటన్న విషయాన్ని నిఘా విభాగాలు పసిగట్ట లేకపోతున్న పోతున్నాయి. గాలి వల్ల వల్ల కొందరు జీవితాలు గుగ్గిపాలవుతున్నాయి. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతూ ఎక్కడ కూడా ఆయన పనితనం చూపించడం లేదు. పైగా నేను విలేకరిని అంటూ బెదిరిస్తున్నట్లు పేరు చెప్పని సామాన్యులు పేర్కొంటున్నారు.? సంబంధిత అధికారులకు ఫోన్లో వివరణ కోరగా ఉన్నత స్థాయి సిబ్బంది అందుబాటులోకి రాలేదు. కనీసం క్షేత్రస్థాయి సిబ్బంది సైతం కనీస సమాచారం ఇవ్వకపోవడం ఆ శాఖ జరుగుతున్న తతంగం ఏంటన్నది ప్రశ్నగా మారింది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆ శాఖకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాయి .రాజుల పైసలు రాళ్లపాలు అన్నట్లుగా గాలి తీరు కొనసాగుతుంది ఉన్నత ఉద్యోగులు ఇప్పటికైనా ఆ గాలి తీరు మారుస్తారా? లేక తొలగిస్తార ఆయన స్థానంలో నిరుద్యోగులకు స్థానం కల్పిస్తారా అనేది ప్రశ్నగా మారింది.

# వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



– డాక్టర్ వెంకటేశ్వర్లు

దోమకొండ ఏప్రిల్ 4 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ప్రభుత్వ ఆస్పత్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని వడదెబ్బ రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలు దూషించారు, అత్యవసరమైతే తప్ప బయటకు పోరాదన్నారు ఉదయం 11 గంటల వరకు తమ పనులు చేసుకోవాలని, ఇంట్లో ఉన్నప్పుడు వెలుతురు గాలి వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వడగాలి వల్ల ఇంట్లో ఉన్నప్పుడు వడదెబ్బ తగిలినట్లయితే ఓఆర్ఎస్ లేనప్పుడు చెంచడుని ఉప్పు, నిమ్మకాయ నటిలో కలిపి తాగించాలని చల్లటి తడి గుడ్డతో శరీరాన్ని రాయాలన్నారు. వెంటనే సంబంధిత ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నారు వేసవికాలం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ భూములు భవనాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత



సిద్దిపేట/జగదేవపూర్, ఏప్రిల్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రభుత్వ భూములు,భవనాలు, అన్యా క్రాంతం కాకుండా కబ్జా కోరుల నుండి కాపాడాలని సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రం గ్రామ ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కొత్త వెంకట్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జగదేవపూర్ లోని అంబారెడ్డి చెరువు రెడ్డమైన చెరువు ధర్మాయకుంట దేవతల చెరువు తదితర కుంటలు చెరువులు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో సంబంధిత చెరువు కుంటలు సర్వే చేయించి హద్దులతో పాటు ఆయా ప్రాంతాల్లో చెరువు కుంటల విస్తీర్ణం శిఖం తదితర వివరాలతో కూడిన బోర్డులను పెట్టాలని సూచించారు. దీంతో భవిష్యత్తులో ఆయా చెరువు కుంటలు కబ్జాలకు గురికాకుండా కాపాడిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, బింగి మల్లేశం,కన్వీనర్ సయ్యద్ మునిర్,సభ్యులు జహంగీర్, కలీమ్, కొత్త భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీడి పల్లి చిన్న వెంకట్ రెడ్డి, బాల్ నర్సయ్య లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి జిల్లా హత్నర మండలం చందాపూర్ గ్రామ శివారులో గల కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు అండగా నిలిచిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 40 లక్షల రూపాయల నష్టపరిహారం అందేలా కృషి చేశారు. తక్షణసాయంగా దహన సంస్కారాల కోసం 1 లక్ష రూపాయలను సంగారెడ్డి లోని తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. మానవత్వంతో బాధితులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు వ్యక్తిగతంగా ఒక్కో కుటుంబానికి 1 లక్ష రూపాయలను తక్షణసాయంగా అందించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.





# లోక సభ ఎన్నికలో భాగంగా జిల్లా కార్యాలయంలో సెక్టర్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

### ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనది

### జిల్లా ఎన్నికల అధికారి ఎం మను చౌదరి

సిద్దిపేట, 04 ఏప్రిల్ (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆద్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ తరగతులను జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్టర్ అధికారులకు విధులను గూర్చి క్లుప్తంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనది. మీకు జారి చేయబడిన పోలీంగ్ స్టేషన్లకు రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలి. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం పోలీంగ్ స్టేషన్లో అన్ని సదుపాయాలు కల్పించాలి. ఓం ఓటింగ్ ప్రక్రియ చేపట్టేటప్పుడు ఆయా తాసిల్దార్, బిఎల్వోల సహాయం తీసుకోవాలి. ఈవీఎం మిషన్లో డిస్ట్రిబ్యూషన్ నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసి కౌంటింగ్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచే వరకు మీదే బాధ్యత. పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ, ఈవిఎం మిషన్లు మొరాయిస్తే అతి త్వరగా మార్చేలా చర్యలు తీసుకోవాలి. ఈసీఐ గైడ్లెన్స్ ఉన్న అంశాలను జాగ్రత్తగా చదివి వాటి ప్రకారమే పోలింగ్ ప్రక్రియ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి. సెక్టర్ అధికారులు ఈవీఎం మిషన్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాడ్ అనుసంధానం నుండి పూర్తిగా క్లోజ్ చేసే వరకు ప్రతి విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. అందరి అధికారులను సమన్వయంతో ఎన్నికల విధులను సక్రమంగా విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ డిపిఓ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండకు నేషనల్ హైవే బ్రిడ్జి నిర్మించాలి...

### సిద్దిపేట సిరిసిల్ల జిల్లాలకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### దోమకొండ, బిబిపేట మండలాల్లో నాయకత్వ లేమి స్పష్టంగా కనిపిస్తుంది

దోమకొండ ఏప్రిల్ 4 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లో జరుగుతున్న తతంగం అంతా ఇంతా కాదు ఇంటి దొంగలను ఈశ్వరుడైన ప ట్టుకోలేడు అన్న సామెతను దోమకొండ మండలంలో నెలకొంది, నాయకత్వ లోపం అక్రమార్కుల ఆలోచన దోమకొండ మున్సిపల్ కాకపోవడం, అక్రమ వెంచర్లు, పంచాయతీ కార్యదర్శి పనితీరు, సర్పంచ్ దిగిపోయిన భర్త పెత్తనం చెలాయించడం ఇలా చెప్పుకుంటూ పోతే చెప్తే రాస్తే రామాయణం, చెప్తే మహాభారతం అన్నట్టుగా కొనసాగుతున్న వైనం దోమకొండ మండలంలో నెలకొంది, డిజిటల్ పాస్ బుక్కులు ఉన్నప్పటికీ భూమి మాయమవుతుంది, ఇది ఏంటి అని అడుగుతే ఉచిత సలహాలు ఇస్తున్న వైనం అధికారుల నైజం, ఉదయం వస్తారు సంతకం చేస్తారు, ఇంటికి వెళ్తారు, పాత్రికేయులు వివరణ కోరితే ఫీల్డ్ విజిట్ లో ఉన్నామని డొంక తిరుగుడు సమాధానం చెబుతారు, అది రాత్రికి అందరికీ తెలిసిన వారి పనితీరు అధికారుల పనితీరు మండలంలో రాజకీయ నాయకుల పనితీరుకు నిదర్శనం. తీరా దోమకొండ మండలం సమితిగా ఉండి, మండలం గా మారి విడిపోయి రెండు మండలాలుగా మారాయి అయినప్పటికీ దోమకొండ మండలంలో దోమకొండ మండలంలో రాజకీయం లేమి ఉందన్నది వాస్తవం, ఎన్ హెచ్ 44 బి టి ఎస్ వద్దా సిరిసిల్ల సిద్దిపేటకు వెళ్లే రహదారి ముఖ్యమైన దోమకొండ పట్టణ మీదుగా వెళుతుంది అయినప్పటికీ అక్కడ బ్రిడ్జి లేకుండా ఉండడం నాయకత్వ లోపమా ప్రజా ల శాపంగా మారింది. ఆర్టీసీ బస్సులు రాంగ్ రూట్లో పోతు పలు ప్రమాదాలకు గురయ్యాయి. దోమకొండ మండలంలో నిరక్షరాశులు ఎక్కువ హైదరాబాదు నుండి రాకు రావడం హైవేపై దిగడం దోమకొండ వైపు పోవడం వాహనాలు రావడం అక్కడికక్కడే చనిపోవడం బంధువుల రోదనలు ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. అయినప్పటికీ దోమకొండ మండలంలో ఒకరిద్దరూ అప్పుడప్పుడు జెడ్పి సమావేశంలో మాట్లాడినప్పటికీ దోమకొండ బీబి పేట మండలాలకు ఎన్ ఎస్ 44 హైవే మంజూరు అయితే మరణ శాపంగా తీరనుంది ఇప్పటికైనా ప్రభుత్వం మారింది దోమకొండకు బ్రిడ్జి నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం నాయకులపై ఉంది. దోమకొండ బీబీపేట సిద్దిపేట సిరిసిల్ల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హైవే బ్రిడ్జి నిర్మాణం అవుతుందనుకున్నప్పటికీ దాన్ని ఊసే లేకుండా పోయింది. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ సిరిసిల్ల సిద్దిపేట లకు నిర్మాణం అయ్యి సౌకర్యం అయ్యేలా నాయకులు పోరాడాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది!



# ఫుడ్ పాయిజన్ గురైన విద్యార్థులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ రాజకీయ నాయకులు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 4 : నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నిన్న ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురి కావడం జరిగింది వెంటనే స్థానిక ఆసుపత్రిలో వైద్యం అందించారు మెరుగైన వైద్య సేవల కోసం నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు వెంటనే విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు జిల్లా కలెక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీహరిరావు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నాయకులు విద్యార్థులను పరామర్శించారు ఆస్పత్రిని సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి కారణమైన వారి పై వెంటనే. చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఫుడ్ పాయిజన్ ఘటనలో ఇద్దరిపై వేటు

కేజీబీవీ పాఠశాలలో బుధవారం జరిగిన సంఘటనతో ఫుడ్ పాయిజన్ ఘటన పట్ల నిర్లక్ష్యం వహించిన ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత హెడ్ కుక్ పద్మను విధుల నుంచి తొలగించినట్లు గురువారం డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



మందమర్రి ఏప్రిల్ 4 (వాయిస్ టుడే) మందమర్రి మోడల్ స్కూల్ లో ఈనెల 7న 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి గురువారం తెలిపారు. 6తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10,తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుండి 4,గంటల వరకు, ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలు మోడల్ స్కూల్, కార్మెల్ స్కూల్, సింగరేణి హై స్కూల్ పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు (తెలంగాణ ఎం.ఎస్. సి జి జి.గౌట్.ఇన్) వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. నాణ్యమైన విద్య మంచి వసతులు కొరకై దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తప్పకుండా పరీక్షకు హాజరు కావాలని తెలిపారు..

# షెడ్యూల్ కులాల నిరుద్యోగులకు గ్రూప్ -1234 ఫౌండేషన్ కోర్స్కు మూడు నెలల ఉచిత కోచింగ్

### జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి



సిద్దిపేట, 04 ఏప్రిల్ (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పోలిస్ స్టేషన్ ప్రక్కన గల బిల్డింగ్ లో తెలంగాణ ప్రభుత్వం – షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్–1,2,3,4 తదితర పోటి పరీక్షలకు మూడు నెలల ఫౌండేషన్ కోర్సులు ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ప్రారంభించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్ స్టడీ సర్కిల్ లో గూర్చి పూర్తి వివరాలు కలెక్టర్ కు వివరించారు. దాదాపు ఉమ్మడి జిల్లాలో 150 మందికి పైగా తదితర విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ తీసుకునే అభ్యర్థులతో కాసేపు మాట్లాడారు. అభ్యర్థులు రోజు వారిగా ఒకే సబ్జెక్ట్ కాకుండా సెషన్ వైస్ సబ్జెక్ట్ తరగతులు నడిచేలా చూడాలని అన్నారు.

కలెక్టర్ తన యొక్క సివిల్స్ పరీక్షల అనుభవాలను గుర్తుచేసుకుంటు కొన్నీ సూచనలు చేశారు.

పోటి పరీక్షలు అనగానే అత్యంత ముఖ్యమైనది సెలబస్, సెలక్టెడ్ పుస్తకాలు తప్పనిసరి అన్నారు. పరీక్ష అనేదీ ఎప్పుడు సులభంగా ఉండాలి అని అనుకోకూడదు. ఎంత కఠినమైన పరీక్షనైనా రాయగలిగేలా ప్రిపెర్ కావాలి. పుస్తకాలే లోకంగా భావించాలి. పరీక్షలో ఉన్న సబ్జెక్ట్ సెలబస్ ని పూర్తి చేసి రివిజన్ చెస్తునే ఉండాలి. మార్కెట్లో దొరికే టెస్ట్ సిరీస్ లు ఎక్కధ ఎలాంటి ప్రాక్టీస్ పేపర్ ను వదలకుండా రాయాలి అని సూచించారు. పోటి పరిక్షలంటే అనేక రకాల సబ్జెక్టు ఉంటాయు కాని తప్పనిసరిగా ప్రతి సబ్జెక్ట్ పై అవగాహన మాత్రం కలిగి ఉండాలి. చదువునుండి దూరం చేసే ఎలాంటి అవరోధాల జోలికి పోవద్దు సోషల్ మీడియా కి పుర్తిగా దూరం పెట్టాలి అన్నారు. చదువు తప్ప వేరె ద్యాసా ఊండకుడదు, మెంటల్లీ స్ట్రాంగ్ గా ఉండాలీ. ఇంటి దగ్గర పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో భవిష్యత్ ని దూరం చేసుకోవద్దు.ఇక్కడ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నం కాని చదివేది మాత్రం మీరే. ఎఫెక్ట్ 200% పెట్టాలి. ఈ మూడునెలల ప్రాపర్ టైం టెబుల్ తయారి చేసుకుని ఓక్క నిమిషం వృదా అయినా మన లక్ష్యం కోల్పోతామనే భయం ఉండాలి. ఎన్ని గంటలు చదివినా నిద్ర 7–8 గంటలు తప్పనిసరి. చదువు పాజిబుల్ డైరెక్షన్ లో ఉండాలి. ఇక్కడ విళ్ళు ఇచ్చే ట్రైనింగ్ మీకు అడిషనల్ బోనస్. పోటి పరీక్షలకు ప్రిపెర్ అయ్యే వాళ్లు అన్ని సదుపాయాలు కావాలి అని ఆలోచించరు, ఉన్న వనరులను, టైం ని వాడుకుంటు గట్టిగా కోడదాం అని మనల్ని మనం ఎప్పటికప్పుడు సెల్ఫ్ మొటివెట్ చేసుకోవాలి. ఎదో మొక్కు బడిగా చుద్దాం, ఒక సారి ట్రై చెద్దాం అని చులకనగా పరిక్షలకి ప్రిపెర్ కావద్దు. దృడ సంకల్పంతో 100% జాబ్ సాధించాలని బలంగా కోరుకుంటు అందరికీ అల్ ద బెస్ట్ తెలిపారు.